సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 03, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ఐ కృష్ణారెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీకున పోలీస్ పరేడ్ గ్రౌండ్ నల్గొండలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, బీటెక్ వరకు అన్ని విద్యార్హతలకు అవకాశాలు ఫార్మా, ఐటీ, హెల్త్ కేర్, రిటైల్, బ్యాంకింగ్, మరియు ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం పాల్గొనాలని ఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు.



### నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# మెగా జాబ్ మేళా

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబు మేళ నిర్వహిస్తున్నట్లు ఎస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీకు శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అర్హతలు పదవ తరగతి, ఇంటర్, డిప్లమా, ఫార్మసీ, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ స్థాయి విద్యార్థులు అర్హులు అన్నారు. వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి జాబ్ మేళాలో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని, జాబ్‌లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడునని, ఈ యొక్క అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని, కొత్త రేషన్ కార్డులకు మీ -సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. చనిపోయిన వారి పేర్లను తామె స్వచ్ఛందంగా రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహకరించాలని అన్నారు.ఇందుకుగాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని, సన్న ధాన్యం ఉత్పాదన తక్కువ, నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320/- చెల్లిస్తూ.. 500/- రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం, హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు. దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలను మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సామెల్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పండిన ప్రతి గింజల్లో రైతుల చెమట చుక్కలు ఉంటాయని అన్నారు. రైతులు, దళారుల చేతులలో మోసపోవదని సూచించారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని పురస్కరించుకొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన మాతంగి మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తపరిచారు. 5000 రూపాయల ఆర్థిక సహాయం అంద చేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీధర్ బాబు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అధికారులు రోజా రాణి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న కె.రామకృష్ణారావు ఐఏఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్, తెలంగాణ వీరికి కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు దర్శన, వేదాశీర్వచనం ఏర్పాట్లు గావించి దర్శనానంతరము స్వామివారి లడ్డు ప్రసాదము అందజేశారు.

# చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ మరియు అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. చలివేంద్ర కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బస్టాండ్ వద్దనున్న చలివేంద్ర కేంద్రాన్ని డి యం రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్, కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ,కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దారును ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని ,ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/- రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు. గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.

# జమిలి ఎన్నికలలో బలపడుతున్న ప్రజాస్వామ్యం

## మల్లేపాక సాయిబాబా



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశం యొక్క ఎన్నికల ఖర్చు తగ్గుతుందని దేశ అభివృద్ధికి దోహదపడుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. దేశంలో ఎప్పుడు ఏదో ఒకచోట ఎన్నికల కారణంగా ప్రభుత్వాలు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించకుండా ఎన్నికలపై మాత్రమే దృష్టి పెట్టడంతో అభివృద్ధి కుంటుపడుతుందని అభివృద్ధి చెందిన అనేక దేశాలలో జమిలీ ఎన్నికలు ఉన్నాయని వన్ నేషన్ మన ఎలక్షన్‌తో సమయం ధనం వనరుల దుర్వినియోగం వృధా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కో ఆర్డినేటర్ సత్యనారాయణ, బండ రామారం మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య, కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, బొంకూరి నవీన్, లింగస్వామి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలి

## పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ : రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి అన్నారు. మండలంలోని చెట్ల చెన్నారం కనగల్ పిఎసిఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం ఉండే విధంగా రైతులు తమ ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాలలో ఆరబెట్టుకొని కేంద్రాలకు తరలించి కాంటాలు వేయాలన్నారు. మధ్య దళారులనునమ్మి రైతులు మోసపో వద్దన్నారు. రైతులు నిర్వాహలకు సహకరించాలన్నారు. రైతులకు మంచినీటి వసతి, టెంట్, తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, ఎంపీడీవో జయరాం, స్థానిక నాయకులు నర్సింగ్ కృష్ణ గౌడ్, ఏవో అమరేందర్ గౌడ్, ఏఈఓ నవీను, మాజీ సర్పంచులు యాదయ్య, పి ఎస్ఎస్‌సిఓ రామచంద్ర రెడ్డి, గిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత మిషన్ దగ్ధం



మోత్కూర్, మేజర్ న్యూస్ : మండలం లోని దాచారంలో అండెం కరుణాకర్ రెడ్డికి చెందిన వరి కోత మిషన్ ఆర్వేస్టర్‌లో ప్ర మాదవ శాత్తు షార్ట్ సర్క్యూ ట్ జరిగి మిషన్ దగ్దమై సుమారు 5లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు.

# ఎల్ఈడి లైట్లతో వెలుగులు నింపిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి**

**- 50 ఎల్ఈడి లైట్లు ప్రారంభించి పంపిణీ చేసిన వేమిరెడ్డి**




మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎల్ఈడి లైట్లతో చల్మెడ గ్రామంలో వెలుగులు నింపిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని చల్మెడ గ్రామంలో ఎంఎల్ఏ చొరవతో మంజూరు అయిన 50 వీధిలైట్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో విధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం ఇటీవల ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. అడిగిన వెంటనే స్పందించిన ఎంఎల్ఏ గ్రామానికి 50 ఎల్ఈడి లైట్లని పంపించారన్నారు. గ్రామాలలో మౌళిక వసతుల కల్పన ఎంఎల్ఏ రాజన్నతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంక చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, రాజయ్య, గాదపాక యాదయ్య, గాదపాక ప్రభాకర్, గుండెబోయిన రమేష్, లింగయ్య, రమణారెడ్డి, సూరిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

# అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోదాడ ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్వింటాకు 2400 ధర చెల్లించి కొనాల్సిన ధాన్యాన్ని మిల్లర్లు కుమ్మక్కై కేవలం 2000 రూపాయలకే కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బోరాలలో రైతులు తీసుకువస్తున్న ధాన్యానికి 70 కేజీల చొప్పున లెక్క కట్టి కేజీ కటింగ్ తీయడంతో పాటు అదనంగా 5 కేజీల కటింగ్ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా హమాలీలు, గుమస్తా చార్జీల పేరిట బస్తాకు 17 రూపాయలు చొప్పున ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అదేవిధంగా మిల్లర్లను పిలిచి రైతులకు నష్టపోకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, బద్దం వెంకటరెడ్డి, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ రాముజీ, గోపి, ఉదయగిరి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ కృషి అభినందనీయం

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా కొత్తపల్లి గ్రామంలో పాడి రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ లైన్స్ క్లబ్ కృషి చేయడం అభినందనీయమని నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో మార్కెట్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ హాలియా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అనుబంధంగా అదనపు ఆదాయం చేకూరేందుకు పశుపోషణ ముఖ్యమైందని అలాంటి పశుపోషణకు అవసరమైన మందులు, వైద్య, శిబిరాలు ఏర్పాటు చేయడంతో రైతులకు ప్రోత్సకారంగా ఉంటుందని అన్నారు. గ్రామాల్లో వెటర్నరీ సిబ్బంది లేనట్లయితే తన దృష్టికి తీసుకురావాలని అవసరమైనచోట ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హాలియా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి కస్తూరిబా పాఠశాలలో బోరు వేయిస్తామని ప్రకటించారు. అనంతరం రైతులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి. మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి. జిల్లా మిల్లర్స్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు వీరమల్ల శ్రీనివాస్. మార్కెట్ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, గ్రామ పెద్దలు బ్రహ్మారెడ్డి. రమణారెడ్డి. కోటిరెడ్డి. రఘుపతి రెడ్డి, పి.వెంకట్ రెడ్డి, కె.నాగిరెడ్డి, సక్రు నాయక్, సభ్యులు పేలపూడి బాలకృష్ణ, వీరమల కృష్ణయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు. ఈదయ్య .గౌస్ .లక్ష్మణ్. జై వెంకట్ రెడ్డి .సూపర్వైజర్ ఖలీల్ నాగయ్య పాల్గొన్నారు.

# 43 మంది యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు




మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః జిల్లా ఎస్పీ ఆదేశానుసారం అర్ధరాత్రి స్థానిక పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాగా ఈ స్పెషల్ డ్రైవ్‌లో నిర్జన ప్రదేశాలలో మద్యం, గంజాయి సేవించి మహిళలను ఇబ్బంది పెడుతున్నారన్న సమాచారం మేరకు 43 మంది యువకులను అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డియస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. యువకుల వద్ద నుండి 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా, పెద్ద శబ్ధాలతో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డియస్పీ తెలిపారు. పట్టణంలో ఎక్కడైన పేకాట,గంజాయి, క్రికెట్ బెట్టింగ్ జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుకున్న 43 మంది యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మరొకసారి చట్టపరమైన పనులకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు మంచి చదువుకుని భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలన్నారు. కార్యక్రమంలో సిఐలు ప్రసాద్, మోతీరాం, సామ నర్సయ్య, ఎస్ఐలు కృష్ణయ్య,లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,సైదిరెడ్డి, భిక్షం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్







తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోని హక్కులను కాపాడుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఈ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఉపాధి హామీ కల్పిస్తుందని ఆయన చెప్పారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కోంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకోని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నది అన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సమాన న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉందని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నది అని అన్నారు. అలాగే దేశంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఎంతోమంది ఆదివాసులను మోడీ ప్రభుత్వం పిట్టలను కాల్చినట్లు కాల్చి వేస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార సంస్థ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాబు జై భీమ్ జై సంవిదాన్ కన్వీనర్ దరావత్ జుమ్మిలాల్ నాయక్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లంల నాగరాజు, నాయిని కృష్ణ, కృష్ణనాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్‌ప్రసాద్, దూపటి మల్లయ్య, రామోజీ నాయక్, భాస్కర్‌నాయక్, యువజన నాయకులు బోండ్ల వంశీ, కన్వీనర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో నెలకొన్న

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 20 వార్డులలో నెలకొన్న మంచినీటి సమస్యలను పరిష్కరిచాలని బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్ మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం వార్డులలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆమె ఆయా వార్డుల మహిళలతో కలసి ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినంతరం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డిని కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులలో మంచినీటి సమస్యల తీవ్రంగా ఉందని గతంలో మున్సిపల్ కార్యాలయంలో విన్నవించిన ఇంతవరకు సమస్యను పరిష్కరించక పోవడంతో మున్సిపల్ కార్యాలయం ముట్టడించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బార్ షాపుల మీద ఉన్న ధ్యాస ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో శ్రద్ధ వహించడం లేదన్నారు. మంచినీటి సమస్యను పరిష్కరించని యెడల బిజెపి ఆధ్వర్యంలో అన్ని వార్డులలోని మహిళలతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పదవుల కోసం తపిస్తున్నారు తప్ప పనిచేయడం లేదని బిగపట్టారు. ప్రజా సమస్యల మీద రాజగోపాల్‌రెడ్డి ఎప్పుడు దృష్టి సారించలేద న్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,దూడల భిక్షంగౌడ్, రమణ, గోని శంకరయ్య, కైరంకొండ అశోక్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలే చిరంజీవి, రామనగోని దీపిక, పాలకుర్ల జంగయ్యగౌడ్, శాగ చంద్రశే ఖర్‌రెడ్డి, యాదయ్యగౌడ్,సురేఖ, నీరజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూములను పరిరక్షించాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సీటి భూములను కాపాడాలని, విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడవలసిన భూములను కార్పొరేట్ శక్తులకు ఇవ్వద్దని సిపిఎం జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సీటి విద్యార్థులకు మద్దతుగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1974లో ఆరు సూత్రాల పథకంలో భాగంగా 2500 ఎకరాలలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిందన్నారు. ఆనాటి కాంగ్రెస్ విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి విశ్వవిద్యాలయాలకు భూములను ఇస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం మంచిదికాదన్నారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా వచ్చిన సిపిఎం నాయకులపై కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోశిక కరుణాకర్, గంగాదేవి సైదులు, ఎండి పాషా, బండారు నరసింహా, పొట్ట శ్రీను, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, బాతరాజు దశరథ, పాషా, సంజీవరెడ్డి, యాదయ్య, ఈదయ్య, స్వామి, శ్రీనివాస్,మధు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామానికి చెందిన మందుల సోమ రాములు, చింతల మంజుల బాధిత కుటుంబాలకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో సిఎం రీలిఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి చేతుల మీదుగా మందుల సోమ రాములుకు రూ.51000, చింతల మంజులకు 54000 రూపాయల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాకీ బాలయ్య, కొమ్మిడి లింగారెడ్డి, నిమ్మనగోటి యాదరాములు, కంబాల లింగయ్య, తోట రవిందర్, అల్లం వెంకన్న, మందుల లక్ష్మయ్య, అవిరేల లింగమల్లు, అనంతుల సూర్యం, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటి పరిధిలోని 9,19 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోదాల రమేష్‌గౌడ్ అందచేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వీ నరసింహా, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించిన పలువురు ప్రముఖులు







చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చిట్యాల మండల కేంద్రంతో పాటు పెదకాపర్తి గ్రామంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం పేదల పాలిట వరం అని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి చిట్యాల తహసిల్దార్ కృష్ణనాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, కనకదుర్గమ్మ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు ,వేలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామాలలోపేద కుటుంబాలకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలకోవ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బుంగరాజు, పంచాయతీ సెక్రటరీ దొంగరి సైదులు,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని పేదోళ్ల కండ్లల్లో ఆనందంచూడడమే ప్రభుత్వ లక్ష్యమనితెలిపారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడాప్రజలకు సన్నబియ్యం అందించిన దాఖలాలు లేవని చెప్పారు. తెల్ల రేషన్ కార్డు కలిగిఉన్న ప్రతి కుటుంబానికి, ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ప్రతినెల సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ సన్న బియ్యం, స్కీమ్‌ను ప్రతిఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీనాయకులు గంధం సైదులు, మాజీ సర్పంచులు, మండవ సత్యనారాయణ, సిర్ర శీను, కొంపెల్లి వీరబాబు, గన్న నరసింహారావు, దొంగరి అప్పారావు,జూకూరి అంజయ్య,పాతకోట్ల నాగరాజు, పనస సింహాద్రి, కుడుముల వీరయ్య, దొంతగాని రవిబాబు,పనస పెద్ద శ్రీను,పనస చిన్న శ్రీను,గద్దల మోహన్ కుమార్, మునగలేటి వీరబాబు,ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డరపు నాగేశ్వరావు,పనస లక్ష్మినారాయణ, తొండల వీరయ్య,సురభి రమేష్, సంఘబంధం ఒకటవ అధ్యక్షురాలు పనస లక్ష్మి, డీలర్ పనస శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదని మాజీ వార్డు గుండా ఫణికుమారి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 10 వ వార్డులో రేషన్‌షాపు నందు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల వినియోగదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో దేవరం పురుషోత్తంరెడ్డి, దుగ్గి బ్రహ్మం,రేపాకుల కోటయ్య, దుగ్గి గురువర్మ, రాళ్లబండి వెంకటరాజు,రేపాకుల మురళి, బొబ్బలి అనంతరెడ్డి, నాతాల వెంకటరెడ్డి, దేవరం రాంరెడ్డి,సంజీవరెడ్డి,పుల్లారెడ్డి, కారింగుల మంగమ్మ, డీలర్ మైబెల్లి పాల్గొన్నారు.

**కోదాడ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సభ్యులు చేసుకోవాలని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు కోరారు. బుధవారం కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తుందని,అందులో భాగంగానే దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా తన బియ్యం పథకాన్ని పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## నూతన ఆలయ నిర్మాణానికి బొక్క జైపాల్ రెడ్డి విరాళం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని మక్తఅనంతారం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే శ్రీ పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి తన వంతు సహాయంగా లక్ష రూపాయల విరాళం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొలనులావణ్యదేవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్, బీఆర్‌ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మాజీ ఉప సర్పంచ్ బానోతు నరేందర్, జగదీస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల శ్రీశైలం, పెంటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి దరఖాస్తులకు ఆహ్వానం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తు ఫారం నేటి నుండి ఈ నెల 14వ తారీకు వరకు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారం అందజేయాలని ఎంపీడీవో మునయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

### మహనీయుల జయంతులను

## సామరస్యపూర్వహక వాతావరణంలో జరపాలి

### – డిసిపి ఆకాంక్ష్ యాదవ్

భువనగిరి, మేజర్‌న్యూస్ : మహనీయుల జయంతోత్సవాల బైక్ స్టిక్కర్ ఆవిష్కరణ చేసిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల ఐదవ తేదీనుండి పద్నాలుగవ తేదీవరకు జరిగే మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సామరస్యపూర్వహక వాతావరణంలో జరుపుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆకాంక్ష్ యాదవ్ అన్నారు. మహనీయుల జయంతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో డిసిపిని కలిసి ఐదవ తేదీనుండి పద్నాలుగవ తేదీవరకు నిర్వహించే కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి ఆకాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను ప్రశాంతంగా నిర్వహించాలని ఇందు కోసం నిర్వాహకులు మంచి కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. మహనీయుల జయంతోత్సవాలలో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించి బైక్‌లకు అంటించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో చారిత్రాత్మకంగా జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఈ సంవత్స రం మరింత ఘనంగా నిర్వహిస్తామని ఇందుకుగాను అధికారులు తమ పూర్తి సహకారమందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు,%వీస% ఇలియస్, బండారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, వెంకట నర్సింగ్ నాయక్, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, దర్గాయి హరిప్రసాద్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, పొలిశెట్టి అనిల్, డాకూరి ప్రకాష్, నాగరం శంకర్, బానోతు భాస్కర్ నాయక్, అందె నరేష్, భూషపక మనీష్, సాయి, మధులు పాల్గొన్నారు.



### మెగా ఉద్యోగ మేళాను

## నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి

**జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న మేగా ఉద్యోగ మేళా**

**ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ఈ నెల 5న నిర్వహించే మెగా ఉద్యోగ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలనీ మునుగోడు ఎస్సై ఇరుగు రవి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు మండలానికి చెందిన నిరుద్యోగ యువతి యువకులకు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా చక్కటి సువర్ణ అవకాశం కల్పించారన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను జిల్లా ఎస్పీ కార్యాలయంలో నల్గొండలో నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉద్యోగ మేళాలో ఉమ్మడి నల్గొండ జిల్లా మరియు హైదరాబాద్‌లోని ప్రధాన కంపెనీలలో 2,500 ఉద్యోగాలు భర్తీ చేయబడుతున్నాయనీ తెలిపారు. 10వ తరగతి అర్హత మరియు అంతకంటే పై చదువుకున్న వారు (ఫ్రెషర్స్, అనుభవం ఉన్న అభ్యర్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువకులకు భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఓ గొప్ప సువర్ణ అవకాశం జిల్లా ఎస్పీ కల్పించారని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాన్ని పొందాలన్నారు.జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు మునుగోడు పోలీస్ స్టేషన్ చరావణి 8712667741 నంబర్ కి సంప్రదించగలరు కోరారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో బహుజన సామ్రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గ అమ్మవారి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు మాట్లాడుతూ సర్దార్ పాపన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక గౌడ సోదరులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేగులగడ్డ నరసింహ గౌడ్, గౌడ సంగం నాయకులు కొంపెల్లి శ్రీనివాసు గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, దేశగాని బాలరాజు గౌడ్, కాసుల రాములు గౌడ్, కాసుల శంకరయ్య గౌడ్, గుండాల సత్తయ్య గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, కల్లెం నరేందర్ గౌడ్, మార్క నరసింహ గౌడ్, కొమ్మాగాని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న



గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు బలహీన వర్గాల కులాలను ఏకం చేసి భూస్వాముల నుండి శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** రాజపేట మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తా వద్ద పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం, అఖిలపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ17 శతాబ్దంలోనే పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాటం చేశారన్నారు. నాటి పాలకులను ఎదిరించి సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసి గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని తిరుమలగిరి



కేంద్రంలోని పూలే, అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షులు పులుసు వెంకన్నగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన మహా నాయకుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. పూర్వం తన కుటుంబం రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మిత్రులు, నాయకులు కార్యకర్తలతో గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకోని ఆనాటి ఔరంగజేబు మీద కొట్లాడి భువనగిరి కోటతో పాటు 26 కోటలను చేజిక్కించుకోని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. అలాగే ఆత్మగౌరవం కోసం శత్రువుల చేత జిక్కి వారి చేత చంపబడటం కంటే తన బల్లెంతో తన గుండెలో పొడుచుకోని ఆత్మగౌరవాన్ని చాటి చనిపోయిన వీరునిగా గుర్తించాలని ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని బహుజనులు అంత ఏకమైతే మళ్లీ రాజ్యాధికారం తెలంగాణలో మన వశం అవుతుందని తెలిపారు. పీడిత ప్రజల కోసం పోరాటం చేసి గోల్కొండ కోటని ఏలిన సర్వాయి పాపన్న ఆశయ సాధనలో ముందుకు సాగుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్, డాక్టర్ రామచంద్రన్‌గౌడ్, డాక్టర్ గిరి గౌడ్, డాక్టర్ సాయి గౌడ్, గిలకత్తుల మల్లయ్య గౌడ్, గిలకత్తుల హనుమంత్ గౌడ్, కారుపోతుల నరేష్ గౌడ్, మురళి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలుల ఆరాచకాలని



ఎదురించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315వ వర్ధంతిని బుధవారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పబ్బు రాజుగౌడ్,చింతకంది అంజయ్య,ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, బాలకృష్ణగౌడ్, భాస్కర్‌గౌడ్, సతీష్, రమేష్, రవి, లింగస్వామి, నాగరాజు,శేఖర్,మహేష్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** బహుజన చక్రవర్తి అయిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి



పాపన్నగౌడ్ మహారాజ్ 315వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సైదులుగౌడ్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణాటి శివరామకృష్ణ, గుణగంటి వెంకన్నగౌడ్, వేముల రామకృష్ణ, వడ్డబోయిన సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా

## – బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్




భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా యువమోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ కోటి ఆధ్వర్యంలో భువనగిరిలోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాటలు జరిగాయి కొద్దిసేపు వెదురుతున్న వాతావరణం ఏర్పడింది కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ హెచ్‌సియులో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్న, కేసులతో ప్రభుత్వం కట్టడి చేయాలని ఆలోచిస్తుంది. ఈ ఆలోచనని మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల పచ్చటి చెట్లను నరకకుండా అది యూనివర్సిటీలోనే భాగంగా ఉండే విధంగా చేయాలని బిజెపి తరఫున డిమాండ్ చేశారు కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు రియల్ ఎస్టేట్ బ్రోకర్స్‌గా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వదిలిపెట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అని చెక్కభజన చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా ఇందిరమ్మ ఇచ్చిన యూనివర్సిటీని ఈరోజు మీరే అమ్ముకోవడం సిగ్గుచేటు వెంటనే మీ ఇందిరాగాంధీ ఆశ సాధనాలు మీకు గుర్తుంటే ఈ యూనివర్సిటీ జాగాలను యూనివర్సిటీకే వదిలేసి మీ ఇంద్రమ్మ ఆశయాలు సాధించడానికి కృషి చేయండి, అని ఆయన కాంగ్రెస్ నాయకులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేవైఎం నాయకులు మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, బూరుగు మణికంఠ, తీరాల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, కొల్లి చెలిమ, మల్లికార్జున్, రత్నపురం ప్రవీణ్,బోడ సామి, రావుల సంతోష్, కొత్త మహేందర్,నరాల రమేష్, బోనగిరి సిద్దు, ముత్యాల సాయికిరణ్. బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తా, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, నీలం రమేష్, లక్ష్మీనారాయణ, కోటేష్ శ్రీశైలం, కృష్ణ చారి,సంతోష్,నాగరాజు, రామకృష్ణ, ఉషాకిరణ్, సురేష్ రెడ్డి, నాగరాజు,కుమార్, నరేష్ కొండల్,సతీష్,శివ,సన్నీ, నవీన్, ప్రేమ్ నర్సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాస జనతా రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస జనతా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ జనతా రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియమితులైన జనతా రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ కు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి ,ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి కి ,రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని వారు తెలిపారు.

సూర్య



### సెంట్రల్ యూనివర్సిటీ భూములను

# ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దు



చిట్యాల, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల లో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి రోడ్డు పై రాస్తారోకో, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వ భూములను కారుచౌకగా అక్రమ పద్ధతుల్లో కొళ్ళగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల భూమిని ప్రభుత్వం బడా పారిశ్రామిక సంస్థల అధిపతులకు అప్పజెప్పడాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజలు మాట్లాడుతూ ఆందోళనలు చేసే యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ అరెస్టులు, కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూములను యూనివర్సిటీకి అప్పజెప్పకపోతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, యాదయ్య, మెట్టు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, నెలికంటి నర్సింహా, కోనేటి రాములు, గుడిసె లక్ష్మినారాయణ, జిట్ట స్వామి, పంది నరేష్, మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్జున్, మహేష్, గట్టయ్య, కడగంచి అండాలు, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల



భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ బడా పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయాలని ఆలోచనను ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల హెచ్ సీయు భూములలో అకస్మాత్తుగా బుల్డోజర్లు చదును చేస్తున్న సమయంలో విద్యార్థులు అడ్డుకోవడం, వారి మీద పాశవికంగా పోలీసులు దాడి చేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ భూములకు ప్రభుత్వమే రక్షణగా ఉండాల్సింది పోయి రియల్ ఎస్టేట్ సంస్థ లాగా ప్రభుత్వమే మారి భూములను వేలం వేస్తే ఇక రాష్ట్రంలో ప్రభుత్వ భూములకు, ప్రజా భూములకు రక్షణగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. మూడు రోజుల క్రితం సుమారు 60 మంది విద్యార్థులను అర్ధరాత్రి అరెస్టు చేసి మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైన పద్ధతి కాదని అన్నారు. విశ్వవిద్యాలయాల భూములను క్రీడా ప్రాంగణాలకు, యూనివర్సిటీ భవనాలకు, యూనివర్సిటీ కి సంబంధించినటువంటి నిర్మాణాలకు వాడాలి తప్ప ప్రభుత్వం ఆ భూములను ఈ విధంగా వేలం వేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. స్టూడెంట్ యూనియన్ నాయకుల మీద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థుల మీద లాఠీఛార్జ్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు వెంకటేష్, కట్ట వెంకన్న, నితిన్, బొందు శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి అండగా ఉంటా

## – మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్: యాదగిరి కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డుకు చెందిన ఉత్తర్ల యాదగిరి బుధవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్‌రెడ్డి యాదగిరి మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కోసం చలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘాలకు మద్దతుగా చలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ధర్నాలో పాల్గొన్నారు. వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# డి.ఎస్.పి రవికుమార్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా, రాస్తారోకో







నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య హత్య కేసులో సస్పెండ్ అయిన డిఎస్పి రవికుమార్ ని ఐజి కార్యాలయానికి అటాచ్డ్ చేసినప్పటికీ తిరిగి డిప్టేషన్ మీద సూర్యాపేట జిల్లాకు రావడంతో వ్యతిరేకంగా బుధవారం మిర్యాల గ్రామస్తులు, మృతుడు చక్రయ్య కుటుంబ సభ్యులు డిఎస్పి రవికుమార్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీ రవికుమార్ ను సస్పెండ్ చేసే అంతవరకు ధర్నాను ఆపమని భీష్మించుకొని కూర్చున్నారు. సస్పెండ్ అయి ఐ జి ఆఫీస్ కు అటాచ్డ్ చేయబడ్డ డి.ఎస్.పి మళ్లీ సూర్యాపేటకు రావడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సస్పెండ్ చేయాలని భారీ ఎత్తున ధర్నా నిర్వహించడంతో కిలోమీటర్ మేరకు వాహనాలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో తుంగతుర్తి ఇన్చార్జి సిఐ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ లు పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో చక్రయ్య కుటుంబ సభ్యులు, మిర్యాల గ్రామస్తులు ధర్నాను విరమించారు.

# మిర్యాల దేవాలయ మాన్యం భూముల వేలం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ మాన్యం భూముల(100.20 గుంటలు) వేలంపాటను బుధవారం ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామానికి చెందిన దరిపెల్లి వెంకన్న ఐదు లక్షల రూపాయలకు వేలం పాట పాడి కౌలు హక్కులను పొందినట్లు ఎండోమెంట్ అధికారి కుశలయ్య తెలిపారు. రెండు లక్షల రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వేలంపాటలో ముగ్గురు వేలం పాట దారులు పాల్గొనగా అత్యధికంగా 5 లక్షల రూపాయలు పాట పాడి వెంకన్న కౌలు హక్కులను పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, నాయకులు అనంతల శ్రీనివాస్, మన్యం దశరథ, గుణగంటి వెంకన్న, కనకటి పల్ల వెంకన్న, కనకటి నగేష్, ఇరుగు కిరణ్ కుమార్, యామగాని రమేష్, కాస శంకర్, మాతంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చినఆరు గ్యారంటీలపై నిరసనగా

# బీజేపీ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇప్పటి వరకు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో బుదవారం మునుగోడు మండలంలోని పలివేల, సింగారం గ్రామాలలో బిజెపి పార్టీ ఇంచార్జి చోల్లేటి బ్రహ్మాచారి, మునుగోడు మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెంబళ్ళ జానయ్య మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం 2500, వృద్ధులకు 4000 రూపాయలు, చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, పెళ్లయిన ఆడపడుచులకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేడం లేదని విమర్శించారు. అలాగే రైతులకు రైతు భరోసా, 2 లక్షల లోపు కాని రైతులు ఎంతో మంది ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఈ హామీలు నెరవేర్చే వరకు మునుగోడు మండలంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి స్థానిక తహసీల్దార్ కి మరియు జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నకరికంటి లింగస్వామి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్, ఏర్పుల క్రాంతి కుమార్, కొత్త శంకర్, మండల సీనియర్ నాయకులు లోడ నరసింహ, చెరుకు మల్లయ్య, పంతంగి గోపాల్, ఉప్పునూతల సత్యనారాయణ, దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ యాదవ్, యువ మోర్చా మండల అధ్యక్షులు అనిల్, బూత్‌అధ్యక్షులు సోమగోని శ్రీనివాసులు, పంతంగి స్వామి, శ్రీరామ, చొల్లేటి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయ నిధి ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో వనం యాదయ్యకు రూ. 33.000/- లు బొడ్డు పద్మ భర్త రాజుకు రూ. 17.000/-లు మంజూరు చెక్కులను మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు బుదవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చోల్లేడు గ్రామశాఖ అధ్యక్షులు బూడిగాపాక రవి, మాజీ సర్పంచ్ లు ముప్ప రవీందర్ రెడ్డి జనిగల మహేశ్వరి సైదులు, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, జనిగాల ముత్యాలు, కదిరే లింగస్వామి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కట్కూరి మహేష్, వాలే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నోముల భగత్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రం..శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి 8వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పానుగుల వెంకన్న, కామల్ల రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, లింగయ్య, గిరి, మహేందర్, సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన నోముల భగత్ కుమార్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం, వద్దిరెడ్డిగూడెం గ్రామం బిఆర్ఎస్ సినియర్ నాయకులు మేకల నాగిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందడం వలన వారి నివాసానికి వెళ్లి, కటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న, కామల్ల రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, లింగయ్య, గిరి, మహేందర్, సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి గుర్రంపోడ్ మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





గుర్రంపోడ్ మండలం, వద్దిరెడ్డిగూడెం గ్రామం బిఆర్ఎస్ నాయకు లు వడ్డీరెడ్డి రవీందర్ రెడ్డి ఇటీవల అకస్మికంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి, కటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, కాటేపల్లి రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, లింగయ్య, గిరి, మహేందర్, సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి



రాజపేట, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజ పేట మండల కేంద్రంలో శివాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభిషేక కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి చంద్రశేఖర్ వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డిని సన్మానించి, స్వామి వారి ఫోటో, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, మండల సెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్, సాగునీటి సాధన జేఏసీ కన్వీనర్ జశ్వంత్, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, మేక వెంకటేశ్వర రెడ్డి, గోపగాని యాదగిరి గౌడ్, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, రెడ్డబోయిన రాజు, చెరుకు కనకయ్య, వరిమడ్ల బాలకృష్ణ, గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో తప్పిన ప్రమాదం

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో పెను ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం బస్టాండ్‌లో స్లాబ్ పెచ్చులు ఊడి ఒక్కసారిగా ప్రయాణికులు కూర్చునే చోట పడింది. అయితే ఈ సంఘటన జరిగిన సమయంలో ప్రయాణికులు అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.బస్టాండ్ చాలా సంవత్సరాల క్రితం నిర్మాణం చేయడం వలన స్లాబ్ పెచ్చులు లూడి కింద పడుతున్నట్లు ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇకపై ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయాలని ప్రయాణి కులు ఆర్టీసీ అధికారులకు కోరుతున్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం




కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయి పట్టణ మహిళా ప్రముఖులు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ నలుమూలల నుంచి వివిధ హోదాలలో సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేత మంజూరైన నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ పథకానికి ఎంపికైన 9వ క్లాస్ విద్యార్థిని భావనకు 12 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల, బంగారు నాగమణి, రిటైర్డ్ హెచ్ఎం ముత్తవరపు రామారావు, పుణ్యవతి స్వరూప,పార్వతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారు



నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్ధాలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని త్వరలో రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని ఆమె బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ షాపుల వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి మోడీ ఫ్లెక్సీని ప్రజలకు కనబడేలా ప్రదర్శించాలని, లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యక్తి తీసుకునే 6 కేజీల సన్న బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం 1 కేజీ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం మాత్రం 5 కేజీలు ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు నరినాయక్, జిల్లా కన్వీనర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్‌నాయుడు,అంబటి నాగేశ్వరరావు, కాంపెల్లి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, అశోక్, కాల్వ సైదులు పాల్గొన్నారు.

## సమాజ సేవయే లక్ష్యంగా వాసవిక్లబ్ పనిచేస్తుంది

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః సమాజ సేవయే లక్ష్యంగా వాసవిక్లబ్ పనిచేస్తుందని గ్రేటర్ వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వాసవివనిత క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ భరత్ పుట్టినరోజు సందర్భంగా పేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు.ఆర్యవైశ్యులు ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు.పేదరిక నిర్మూలనకు వాసవిక్లబ్ నిరంతరం పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో వనితక్లబ్ అధ్యక్షురాలు గెల్లి పుష్పలత, సెక్రటరీ ఇలింద్ర సురేష్, ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, కందిబండ కృష్ణమూర్తి, వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జగిని టెక్స్‌టైల్స్ వారి "చలివేంద్రం" ప్రారంభం



శ్రీ జగిని టెక్స్‌టైల్స్, జగిని దంత వైద్యశాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని బుధవారం 12వ బెటాలియన్ ప్రాంగణం నందు కె.వీరయ్య కమాండెంట్ ప్రారంభించారు. కమాండెంట్ మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల, మా ఆఫీస్ ప్రాంగణంలో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయ టం కూడా వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు. జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని మరియు ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, ఆంజనేయ రెడ్డి, ఆర్ఐలు కృష్ణ అర్జున్ రావు, రాజు, యుగంధర్, ప్రవీణ్, ఆర్ఎస్ఐలు, నాగరాజు, కృష్ణ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ

# వనమైసమ్మ దేవాలయ ధ్వజ ప్రతిష్ట మహెూత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్‌లోని సాగర్ హైవేపై ఉన్న శ్రీ శ్రీ వన మైసమ్మ దేవాలయ ధ్వజ ప్రతిష్ట మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనము, దేవత హవానము, కలశ స్తాపన, అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమము, జలాధివాసం, సాయంత్రము ధాన్య శయ్య ఆధివాసము, ప్రదోశ పూజ, వేద స్వస్తి నిర్వహించారు. గురువారం శ్రీ వన మైసమ్మ వారికి పంచామృతలతో అభిషేకము, హెూమాలు, గజస్తంభ యంత్ర ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ గౌడ్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజ తెలిపారు. పూజ అనంతరం అన్నదానం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆకస్మికంగా సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ వి.టి.నగర్ సబ్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు జరుగుతున్న వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సబ్ సెంటర్‌లోని వ్యాక్సిన్ లు, మందులను పరిశీలించారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఓఆర్ఎస్ పాకెట్‌లు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విటి.నగర్ పిహెచ్‌సి వైద్యులు డా. వంశీ కృష్ణ, సూపర్‌వైజర్‌లు, ఏఎన్ఎం. ఆశాలు పాల్గొన్నారు.



# ఆర్‌టిసి సేవలపై ప్రయాణికుల నుండి సర్వే



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి, లాంటి అనేక సంస్కరణలు నిర్వహిస్తున్న సందర్భంగా సేవలను మరింత మెరుగుపరుచుకునేందుకు ప్రయాణికుల అభిప్రాయాలను కోదాడ డిపో మేనేజం బి.శ్రీనివాసరావు కోదాడ బస్ స్టేషన్ నందు బుధవారం సర్వే ద్వారా అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు. మీరు ప్రతి నెల ఎన్నిసార్లు ప్రయాణిస్తారు, ఆ రూట్లో బస్సుల కొరత ఉందా, ఎలాంటి రకమైన బస్సులు కావాలి, ఏ సమయానికి కావాలి,బస్సు పాసులు కావాలంటే ఏ పద్ధతిలో కావాలి, ఇలా పలు రకాల అంశాలతో చరవాణిలో పొందుపరిచిన ప్రశ్నావళి ప్రకారం అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఇ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

### - గోద శ్రీరాములు




భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూములు నివేషణ స్థలాలకు పట్టాలు ఇవ్వాలని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు పీఏకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలో ఇళ్ల స్థలాలు లేని 2000 మందికి హుస్సేనాబాద్ సర్వేనెంబర్ 107లో బొమ్మాయిపల్లి పట్టాలు పొందిన వారికి, అలాగే హన్మాపురం సర్వేనెంబర్ 28లో 76 ఎకరాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించి, ప్రతి కుటుంబానికి 100 గజాల చొప్పున తక్షణమే పట్టాలు ఇవ్వాలని, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారి వ్యక్తిగత సహాయకులు బోరెడ్డి సంతోష్ రెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి పట్టణం ప్రసిద్ధిగాంచినదని అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి మరియు ప్రముఖులు ఉన్న భువనగిరి కానీ చాలా వెనుకబడినది. భువనగిరి పట్టణంలో వందలాది మంది అద్దె ఇళ్లలో కిరాయికి ఉంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ముఖ్యంగా పట్టణంలో మైనారిటీల వారు అధికంగా ఉన్నారు. అందరూ నిరుపేద కుటుంబాల వారే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పైన ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. అందరికీ ఇంటి నివేషణ స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు, వెంటనే పట్టాలు ఇప్పించి మంజూరు చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే కి ఇచ్చిన మెమోరాండంలో కోరినాము. ప్రత్యేకంగా శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధతో కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ నెలాఖరులో కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన ఆందోళన నిర్వహిస్తామని ప్రకటించినారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఇండ్లు ఇంటి స్థలాలు లేవని జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులే సర్వే చేసి నిర్ధారణ చేసినారని వెంటనే ప్రభుత్వం నిర్ణయించిన వారందరికీ ఇంటి నివేషణస్థలాలతోపాటు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య, చొప్పరి సత్తయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి షర్ఫుద్దీన్, ఎండి బాబా ఎండి జహంగీర్, నాగపురి యాదగిరి, కూరాకుల అబ్బులు, ముదుగుల ఉప్పలయ్య, నజ్మా సుల్తానా, మరిపెల్లి ఇందిరా, బబ్బురి అంజమ్మ, కోట శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారా ధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభర ణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగి స్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆర్థిక సహాయం అందజేత

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో చిన్న వయసులో భర్తను కోల్పోయిన నర్రా మాలతిరామయ్య పిల్లలు చదువు, కుటుంబ పోషణ భారంగా ఉందని తెలుసుకొని దాతలు నర్రా మాధవరావు, నర్రా స్వామి, నర్రా ప్రవీణ్ అందించిన 15,000 రూపాయలను బుధవారం మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు ద్వారా అందచేశారు. కాగా గత కొద్దిరోజుల క్రితమే మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు సొంతంగా 15,000 రూపాయలను బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో నంబూరి లక్ష్మయ్య, నల్లూరి రవి, లెక్కల శ్రీనివాస్, వీరాపునేని కొండయ్య, ముత్తవరపు అప్పారావు, నర్రా స్వామి, నర్రా వేణు తదితరులు పాల్గొన్నారు.

